Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 13 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 29 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## అంటువ్యాధులు ప్రబలకుండా


# చర్యలు తీసుకోవాలి

**పాల్టీ వ్యర్థాల నియంత్రణకు ప్రత్యేక విధానం రూపొందించాలి**

**కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులివ్వలేదన్న పరిస్థితి తీసుకురావొద్దు**

**పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం**





అమరావతి: 'వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. దోమల నియంత్రణపై దృష్టిపెట్టాలి. మురుగు కాలువలు పొంగి పొర్లకుండా చూడాలి. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి. పౌల్ట్రీవ్యర్థాల నియంత్రణకు ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి అవసరమైతే సర్క్యులర్ ఎకానమీకి అనుసంధానించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరిచేందుకు, స్వచ్ఛ కార్యక్రమాలకు ఉద్దేశించిన రూ.8,800 కోట్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో శనివారం సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. 'పురపాలకశాఖ పరిధిలో కేంద్ర ప్రాజెక్టులు ఏమున్నాయో చూసుకుని వాటికి మరిన్ని నిధులు ఎలా తేవాలన్న అంశంపై దృష్టిపెట్టాలి. బిల్లులు పెండింగ్‌లో ఉన్నా.. యూసీల విషయంలో సమస్యలు తలెత్తినా ఆర్థికశాఖతో సంప్రందించి సమస్యలు పరిష్కరించుకోవాలి. గత ప్రభుత్వం వివిధ పథకాలకు రాష్ట్రవాటా నిధులివ్వకపోవడంతో రాష్ట్రానికి చాలా నిధులు రాలేదు. ఇప్పుడు ఏఐఐబీ నుంచి వచ్చిన రూ.5,800 కోట్లు, స్వచ్ఛభారత్ కింద వచ్చిన రూ.3వేల కోట్ల పనులు త్వరితగతిన చేపట్టాలి. అమృత్, అమృత్ 2.0, యూఐడీఎఫ్ ప్రాజెక్టుల్లోనూ జాప్యం లేకుండా చూడాలి' అని అధికారులను సీఎం ఆదేశించారు. పురపాలక సంఘాల్లో ఎంత ఖర్చు చేస్తున్నామో ప్రజలకు వివరించాలి: 'ప్రజలకు సేవలు అందించడం తోపాటు పురపాలక సంఘాల్లో ఎంతమేర ఖర్చు పెడుతున్నామనే విషయాన్నీ ప్రజలకు వివరించాలి. పట్టణ స్వయం సహాయ సంఘాల ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చూడాలి. ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంల ద్వారా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి. పురపాలకశాఖ పరిధిలోని పొరుగు సేవల కార్మికుల సమస్యలు పరిష్కరించండి. గత ప్రభుత్వం పొరుగుసేవల విధానాన్ని అస్తవ్యస్తం చేసింది. పట్టణ గృహనిర్మాణ లబ్ధిదారులనూ ఇబ్బందిపెట్టారు. ఇలాంటి సమస్యలపై త్వరలో సమావేశం ఏర్పాటుచేస్తాం' అని చంద్రబాబు అన్నారు.వంద శాతం ఇళ్లకు రక్షిత నీరు: మంత్రి నారాయణనగరాలు, పట్టణాల్లో వంద శాతం ఇళ్లకు రక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి సమీక్ష తర్వాత మంత్రి నారాయణ విలేకరులతో మాట్లాడారు. 'అమృత్ పథకంలో తాగునీటి పైపులైను పనుల కోసం శుక్రవారం టెండర్లు పిలిచాం. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) రుణం, రాష్ట్ర ప్రభుత్వం, పట్టణ స్థానిక సంస్థల భాగస్వామ్యంతో చేపట్టే పనులకు రూ.5,350 కోట్లతో వారం రోజుల్లో టెండర్లు పిలవనున్నాం. అన్ని పుర, నగరపాలక సంస్థల్లో 2029 నాటికి మురుగునీరు వందశాతం శుద్ధి చేసి కాలువల్లో వదులుతాం. నెల్లూరు, రాజమహేంద్రవరాల్లో వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ప్రైవేటు సంస్థలను ఆహ్వానిస్తూ టెండర్లు పిలిచాం.




**వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ**

## ఆమోదం

**607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్**

**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**




తెలుగు రాష్ట్రాల బిజెపి

## అధ్యక్షుల ఎన్నిక

**నేడు నోటిఫికేషన్..**

**రేపు నామినేషన్**

**జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది.



# సీసీ కెమెరాల ఏర్పాటుతో

## నేరాల సంఖ్య తగ్గింది: హెూం మంత్రి అనిత

విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని హెూంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని హెూంమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందంజలో ఉందని ప్రశంసించారు. మోడల్ పోలీసు స్టేషన్లు జిల్లా మొత్తం విస్తరించాలని.. సురక్ష యాప్, సురక్ష డివైస్‌ల వల్ల ప్రజలకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా 28 సురక్ష డివైస్ కిట్‌లను అధికారులకు మంత్రి అందజేశారు. ప్రతి గ్రామం, ప్రతి వీధి సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలనేది సురక్షా 360 లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు తెలిపారు.విజయవాడలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బోండా ఉమా తదితరులు

## పూరి రథయాత్రలో

# తొక్కిసలాట

**వందలాది మందికి**

**తీవ్ర గాయాలు**

**వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స**




వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది.

## పివి గురించి ఎంత చెప్పకున్నా తక్కువే

**సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్**



హైదరాబాద్: మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు.




## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

**అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం**

**ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**

# దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట



ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

నిజామాబాద్: పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో
ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక పక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ పక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమవుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18-జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900-రూ.2,05,500 మధ్య ఉంటుంది. నోటిఫికేషన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

# పూరి రథయాత్రలో తొక్కిసలాట

**వందలాది మందికి తీవ్ర గాయాలు**

**వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స**



భువనేశ్వర్: ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. ÷–షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

అమరావతి:: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక
ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన వైనం చూసాం. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరంతో కలిపి 56 సాగునీటి ప్రాజెక్టులను రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా ప్రజలు ప్రశ్నించాలి. కేంద్రం ఆరా తీయాలి. ఎందుకంటే ఇది సాధ్యమా కాదా అన్నది ముందు తేల్చాలి. కెసిఆర్ లాగా చంద్రబాబు చేస్తానంటూ చూస్తూ ఊరుకోరాదు. బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెబుతున్నారు. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించక పోవడంతో వారు పోరాడుతున్నారు. కొత్తగా ఈ 15 గ్రామాల పునరావాసం ఎప్పటికి తీరుతుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది. మూడో దశలో బొల్లాపల్లి రిజర్వాయర్‌లో 172 మీటర్ల నుండి 300 మీటర్లకు ఎత్తిపోసి, నల్లమలలో తవ్వే టన్నెళ్ల ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలి. బనకచర్ల మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఈ మూడో దశ పనులకే దాదాపు సగం ఖర్చు అవుతుంది. మొదటి, రెండు దశలతో పోలిస్తే మూడో దశ పని క్లిష్టమైంది. బనకచర్ల ప్రాజెక్టును సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటున్నారు. అంటే నీటిపారుదల శాఖ సిబ్బంది వేతనాలు, ప్రాజెక్టు నిర్వహణకు అయ్యే ఖర్చును రైతులే భరించాలేమో! ప్రస్తుత ఖర్చుల ప్రకారం ఎకరాకు యాభై వేల రూపాయలను రైతులు చెల్లించాలి. ఇది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరగడమే తప్ప తగ్గే సమస్యే లేదు. దాదాపు ఉచితంగా సాగునీరు ఇస్తేనే పండిన పంట గిట్టుబాటు కాక ప్రాజెక్టులో నీరు వున్నప్పటికీ ధాన్యం పడించడానికి రైతులు సిద్ధపడని స్థితిలో ఇంత ఖర్చును భరించడం వ్యవసాయదారులకు సాధ్యమా?

# స్వేచ్ఛ బలవన్మరణంపై పోలీసుల దర్యాప్తు

**పూర్ణచందర్ రావు కారణమని తండ్రి ఫిర్యాదు**



హైదరాబాద్: తన కూతురు స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావు అనే వ్యక్తి కారణమని ఆమె తండ్రి తెలిపారు. భర్తతో విడిపోయాక పూర్ణచందర్ రావుతో స్వేచ్ఛ ఉంటున్నారన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయని, స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణచంద్రరావు మాట ఇచ్చి ఆమెతో సహజీవనం చేశాడని పేర్కొన్నారు. పెళ్లి చేసుకోవాలని స్వేచ్ఛ ఒత్తిడి చేయడంతో కాలయాపన చేస్తూ అతడు వచ్చాడని, ఈ విషయంలోనే తన కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. తన కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణచంద్రరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్ణచంద్రర్ రావు ఓ న్యూస్ చానల్ పని చేసేవాడని తండ్రి తెలిపారు. గతంలో పూర్ణచందర్ రావుతో విభేదాలు రావడంతో విడిపోతామని పలుమార్లు తన కూతురు చెప్పిందని వాపోయాడు. చిక్కడ పల్లిలో జవహర్ నగర్ లో ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ లో తాను నివసిస్తున్న ఇంటిలోనే శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్వేచ్ఛ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవిలతో కలిసి కొన్నిరోజుల క్రితం వరకు రాంనగర్ లోని ఒక ఇంట్లో ఉన్న స్వేచ్ఛ ఇటీవలే జవహర్ నగర్ లోని ఇంటికి మారింది. చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించి స్వేచ్ఛ ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అన్వేషిస్తున్నారు. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. అతనితో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా.. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు.

# అల్లూరి కవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్

**విశాఖపట్టణం:** అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ కిచెన్ ను విజ్ఞాన కేంద్రం చైర్మన్ సిహెచ్.నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ కిచెన్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే విద్యా, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, మేధో, పరిశోధనా కార్యక్రమాలకు ఎంతో తోడ్పాటు నిస్తుందని అన్నారు. అలాగే ఈ కేంద్రం నిరంతరం బాలోత్సవాలు, బాలల్లో శాస్త్రీయ దృక్పథం కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్, టైలరింగ్
, ట్యూషన్ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణ, మెడికల్ క్యాంపులు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అనతి కాలంలోనే విశాఖ నగరంలో ఎంతో పేరు గడిచిందని కొనియాడారు. తాజాగా విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కిచెన్ కి కుక్కర్లు, వంట స్టవ్వులు, పాత్రలు ఇచ్చిన రామారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సెక్రటరీ డా, బి గంగారావు, ట్రస్టీ ఎం జగ్గునాయుడు, ట్రస్ట్ నిర్వాకులు ఎం ఆర్ డి రాజు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వాహకులు జీవిస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరావు, బుజ్జి, కామేశ్వరరావు, కొండప్ప తదితర లు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?




హైదరాబాద్:అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు.

# తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్:తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల పక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల పక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

Postall Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## శ్రీశైల దేవస్థానంలో తోలుబొమ్మలాట

**ఉత్తేజిత ప్రతినిది రాజు శ్రీశైలం**



దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో కథకులుగా వి. నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని రమణరావు, కొండమ్మ, రమణమ్మ, నాగేశ్వరరావు తదితరులు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. కాగా స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

## స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఢిల్లీ కమిషనర్

**ఉత్తేజిత ప్రతినిదిరాజు శ్రీశైలం**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని శనివారం రోజు ప్రభాత కుమార్ ఐఏఎస్, కమీషనర్, హార్టికల్చర్ కమీషనర్, %DA&FW% మరియు మిషన్ డైరెక్టర్ (%NBHM%) ఢిల్లీ వారు దర్శించుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. వీరు కుటుంబ సమేతంగా స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థానం అధికారులు అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో స్వామి అమ్మవారి జ్ఞాపిక లడ్డు ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేయడం జరిగింది.

## శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

**ఉత్తేజిత ప్రతినిదిరాజు శ్రీశైలం**



శనివారం రోజు 28.06.2025 దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,116/-లను జి. ఎస్. సందీప్, ఏలూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు యం. రవికుమార్‌కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉత్తేజిత ప్రతినిది రాజు శ్రీశైలం**



శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు 28.06.2025 తాతా సందీప్ శర్మ, రాజమహేంద్రవరం వారిచే దక్షిణామూర్తి వైభవం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతోందిఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శనివారం రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన వైనం చూసాం. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరంతో కలిపి 56 సాగునీటి ప్రాజెక్టులను రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684

ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా ప్రజలు ప్రశ్నించాలి. కేంద్రం ఆరా తీయాలి. ఎందుకంటే ఇది సాధ్యమా కాదా అన్నది ముందు తేల్చాలి. కెసిఆర్ లాగా చంద్రబాబు చేస్తానంటూ చూస్తూ ఊరుకోరాదు. బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెబుతున్నారు. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శిగా ఇటీవల పదవి చేపట్టిన కాశీ విశ్వనాథ్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు జూన్ 28 శనివారం తన రాజకీయ జీవితంలో ఈ కీలకమైన ముందడుగు పెట్టడానికి సహకరించిన నాయకత్వానికి కృతజ్ఞతగా ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో, పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారిని మరియు సీనియర్ నాయకుడు శ్రీ బుట్టా శివనీలకంఠ గారిని స్వయంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి బాధ్యత నాపై పెట్టడం నా జీవితంలో ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఈ అవకాశం నాకు లభించడానికి ప్రధాన కారణం మా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆమె నాకిచ్చిన మార్గనిర్దేశం, ప్రోత్సాహం, ఆత్మవిశ్వాసమే ఈ బాధ్యతను స్వీకరించడానికి నన్ను ముందుకు నడిపించాయి. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ శ్రేణుల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీ బుట్టా శివనీలకంఠ గారి సహకారం నా రాజకీయ ప్రయాణానికి చాలా కీలకం," అని చెప్పారు. అలాగే, "ఈ బాధ్యతను నిబద్ధతగా నిర్వహిస్తూ, పార్టీ భావజాలాన్ని ప్రజలలోకి తీసుకెళ్లే కృషిలో భాగంగా, సాంస్కృతిక కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను చేరవేసే విధంగా కార్యక్రమాలు చేపడతాం. బుట్టా రేణుక గారిని 2029 ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మా కార్యకలాపాల్లో ప్రతి అడుగు దిశగా పని చేస్తాం" అని కాశీ విశ్వనాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్. రవీంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంజహల్లి బందే నవాజ్, కురువ ప్రహ్లాద్, శివన్న, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రత్నం, గొల్ల కేశన్న, గొల్ల పాండు, రంగస్వామి, పరశు రాముడు, రామాంజినేయులు, ఏసోపు, రామకృష్ణ, శాంతిరాజు, ప్రకాశం తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవుని కడప, ఒంటిమిట్ట ఆలయాలను పరిశీలించిన టిటిడి జేఈవో

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 28.**



కడప జిల్లాలోని దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం, అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం పరిశీలించారు. కడప, ఒంటిమిట్ట ఆలయాల పరిధిలో శనివారం ఆయన వేరువేరుగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. త్వరలోజరుగనున్న బాలాలయం కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ గర్భాలయంలో, పోటు గదిలో వర్షం నీరు లీకేజీలు లేకుండా చూడాలని, విద్యుత్ పాత వైర్లు తొలగించి కొత్త వైర్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గర్భాలయంలో పైభాగాన ఉన్న కాలం చెల్లిన కొయ్య దంతెలను తొలగించే అంశం, ఆలయంలో అవసరమైన గ్రానైట్ పనులు,
పోటు పెంపు, పీఏసీ వద్ద లిఫ్ట్ ఏర్పాటు, ఆలయం చుట్టూ రోడ్ల విస్తరణ, విలువైన వస్తువులు భద్రపరుచుకునేందుకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు, భక్తులకు సౌకర్యవంతంగా పార్కింగ్, నూతన వాహన మండపం, తదితర మరమ్మతుల పనులపై నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు.
పుష్కరిణి వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ అధికారులకు సూచించారు. అనంతరం ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి వారి ఆలయం పరిసరాలలో జరుగుతున్న పనులపై జేఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరింతగా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు
పటిష్ట చర్యలు
తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద భక్తులకు కనిపించేలా శంఖు చక్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆలయం సమీపంలో 27 నక్షత్రాలు చెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఒంటిమిట్ట ఆలయ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప మునిసిపల్ కమీషనర్ శ్రీ మనోజ్ రెడ్డి, ఎస్.ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వేంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, ఈఈలు శ్రీ నాగరాజు, శ్రీమతి సుమతి, పలువురు అధికారులు, ఆలయాల అర్చకులు, ఆలయ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎత్తిపోతల ద్వారా సాగు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జయ సూర్య.

**45 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే.**

**గంగమ్మకు చీరే సారే సమర్పించిన గిత్త.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ,జూన్ :28 బీ**



నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడు బంగ్లా ఎత్తిపోతల పథకం నుండి ఫేస్ 1 ఫేస్ 2-ద్వారా రైతులకు సాగునీరు సాగునీరును శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య గంగమ్మకు చీరే,సారే సమర్పించారు. రెండు పంపుల ద్వారా 45 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు ఆశాజనకంగా పడకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఎగువ ప్రాంతంలో అధికంగా వర్షం కురుస్తుండడంతో శ్రీశైలం మిగులు జలాలు రావడంతో ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ నీటి ని రైతులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. పోతల ద్వారా మండలంలోని పారుమంచాల ,తంగడంచ ,తాటిపాడు, పి లింగాపురం గ్రామాల
రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఎత్తిపోతల పథకాల మోటర్లకు పూజాధి కార్యక్రమాలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం రైతులు వేస్తున్న పంటలు వర్షము లేక ఎండిపోతున్న తరుణంలో ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, టిడిపి నాయకులు గిరీశ్వర్ రెడ్డి ,రమణారెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి ,నారాయణరెడ్డి ,పిక్కిలి శ్రీనివాసులు, తూడిచెర్ల రాముడు,సర్పంచ్ బాల మదిలేటి ,రవికుమార్, జంగాల పెద్దన్న, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించాలి.

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించి, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలకు తరలించాలని సి.బెళగల్ డిప్యూటీ ఎంపీడీఓ సైఫుల్ల బేగ్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలోని చెత్త నుండి సంపద తరలించే కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి అభిషేక్ తో కలిసి గ్రామంలో పర్యటించి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన
కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరం పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతిరోజు ఉదయం ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని, సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తరలించే కేంద్రానికి తరలించాలని, అక్కడ తడి చెత్తను, పొడి చెత్త వేరుగా చేసి, ఎరువుగా తయారు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు ఐవిఆర్ కాల్స్ పై అవగాహన కల్పించారు.

## బనకచర్ల...మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి. ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి. ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కూడా కారర్ట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి.

ఉత్తేజిత దినపత్రిక

# తన నియామకానికి నేపథ్యం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శిగా పదవి చేపట్టిన పి.రాజారత్నం , తన నియామకానికి నేపథ్యంగా ఉన్న నాయకత్వానికి కృతజ్ఞతగా, పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారిని మరియు సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని

ఎమ్మిగనూరు జూన్ 28.శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఈ రోజు సన్మానించి కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పి.రాజారత్నం మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలో ఒక బాధ్యతాయుతమైన విభాగానికి నన్ను ఎంపిక చేయడం ఎంతో గౌరవదాయకమైన విషయం. ఈ పదవికి నన్ను అర్హుడిగా భావించి, నాపై నమ్మకాన్ని ఉంచిన మా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారికి, పార్టీ వృద్ధికి విశేషంగా కృషిచేస్తున్న శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు.ఈ అవకాశం నాకు పార్టీ కోసం మరింత శ్రద్ధగా పనిచేసే ప్రేరణనిచ్చింది. సాంస్కృతిక రంగంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే కాక, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ, ప్రతి వార్డుకీ మా పార్టీ భావజాలాన్ని చేరవేసేందుకు సమష్టిగా శ్రమిస్తాను. బుట్టా రేణుక గారిని నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం మా కార్యాచరణలో ప్రతి అడుగు దిశగా పనిచేస్తాను. నా నియామకానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు" అని పి.యస్. రాజారత్నం భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు రాజారత్నం గారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఆయన్ని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం పూర్తిగా ఉత్సాహభరితంగా కొనసాగింది

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మిగనూరు

# ఆర్థిక సాయం

కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాంబాబును పరామర్శిం చి, 10,000/ రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న.



కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

కోడుమూరు జా జూన్ 28 శనివారం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాంబాబు అస్వస్థత కారణంగా కర్నూల్ కళ్యాణి హాస్పిటల్ లో రాంబాబు కు శస్త్ర చికిత్స జరిగింది లివర్ దెబ్బతిన్న కారణంగా శస్త్ర చికిత్స చేశారు. ఈరోజు మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న కర్నూలులో కళ్యాణి హాస్పిటల్ నందు రాంబాబును పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పి, 10,000/ రూపాయలు ఆర్థిక సాయం అందించారు.రాంబాబు భార్యను ఆయన కుటుంబ సభ్యులను కలిసి లక్ష్మన్న ధైర్యం చెప్పారు. లక్ష్మణ్ తో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న ఉన్నారు. ఆయన కూడా రాంబాబును పరామర్శించారు. ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు జూన్ 28వ తేదీ రాఘవేంద్ర నగర్ ప్రజలకు 140 కోట్ల రూపాయల ప్యాకేజీ ద్వారా పైపులైను వేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా శనివారం రోజు మున్సిపల్ కార్యాలయం ముందు రాఘవేంద్ర నగర్ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ

ఎమ్మిగనూరు జూన్ 28 శనివారం పట్టణ నాయకులు బి రాముడు ఎం అబ్దుల్లా ఆధ్వర్యంలో ధర్నా జరిగిన సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు మూడు సంవత్సరముల నుండి తాగునీటి సమస్యతో ఫ్లోరైడ్ నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పాలకులకు అధికారులకు పలుమార్లు మహిళలు వినతి పత్రాలు ఇచ్చిన బుట్ట దాఖలు చేశారని ఆవేదన వ్యక్తపరిచారు ఎమ్మిగనూరు శాసనసభ్యులు పట్టణ ప్రజలకు రెండు పూటలా తాగునీటి కొళాయిలు సప్లై చేస్తామని బహిరంగ సభలో హామీ ఇచ్చారని కానీ ఈ ప్రాంతమునకు ఏ ఒక్క అధికారి కూడా రావడం లేదని అసలు ట్యాంకర్లు కూడా రావడం లేదని తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న అధికారులు ప్రతిసారి కౌన్సిల్ మీటింగ్లో ఈ ప్రాంత తాగునీటి సమస్యను పైపులైన్లు వేసే ప్రక్రియను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఎం నాయకులు ప్రశ్నించారు ప్రధానమంత్రి జల్జీవన్ మిషన్ క్రింద తాగునీటికి ప్రాధాన్యత ఉంటుందని ప్రభుత్వం ఆదేశాలు అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు తక్షణమే పేదలు ఉండే ప్రాంతంలో తాగునీటి 140 కోట్ల ప్యాకేజీ ద్వారా పైప్ లైన్లు వేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ నీరు తప్ప మంచినీరు రావడంలేదని ఆందోళన చేస్తే తప్ప ట్యాంకర్లు అరకొరగా వస్తాయని లేకపోతే పండుగ సంబరాలు వస్తే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం పరిచారు ఈ కౌన్సిల్ నందు రాఘవేంద్ర నగర్ ప్రాంతమునకు పైప్ లైన్లు వేయుటకు 140 కోట్ల ప్యాకేజీ క్రింద టెండర్లు వేసి ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా శాసనసభ్యులు అధికారులు చొరవ చూపాలని సిపిఎం నాయకులు కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మహిళా సంఘం నాయకులు పి రాజు బి తిమ్మప్ప నాగలింగ స్వామి కృష్ణవేణి పార్వతి ఈరమ్మ మాబున్ని అంజినమ్మ ఫాతిమా తులసి కేశమ్మ తదితరులు పాల్గొన్నారు డిమాండ్ల పత్రం మున్సిపల్ డి ఈ నీరజ మేడం గారికి ఇవ్వడం జరిగింది స్పందించి ట్యాంకర్లు పంపించడం జరిగింది

# చేనేత కార్మికులకు పట్టు పై సబ్సిడీ ఇవ్వాలి- చేనేత కార్మిక సంఘం

:

సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు భరణి కాలప్ప




కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు : జూన్ 28 శనివారం

చేనేత కార్మికులకు పట్టు పై సబ్సిడీ ఇవ్వాలఅని చేతి వృత్తుదారుల సంఘం జిల్లా నాయకులు పి. గోవిందు. చేనేత కార్మిక సంఘం నాయకులు భరణి కాలప్ప కామర్తిలక్ష్మన్న కునేకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంగం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు చేనేత కార్మికుల విస్తృత సమావేశం భరణి కాలప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పి. గోవిందు. చేనేత కార్మిక సంఘం నాయకులు కామర్తిలక్ష్మన్న, కునేకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడంలో విఫలమయ్యారని విమర్శించారు. దేశంలో వ్యవసాయం తరువాత చేనేత వృత్తికి అధిక ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఎమ్మిగనూరులో దాదాపు 40 శాతం జనాభాలో చేనేత వృత్తిపై కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నరని అన్నారు. శ్రీ పద్మశ్రీ మాచాని సోమప్ప ప్రారంభించిన ఎమ్మిగనూర్ చేనేత కో-ఆపరేటివ్ సొసైటీ పూర్వ వైభవాన్ని కోల్పోయిందని అన్నారు. ఈ సొసైటీని నిధుల కేటాయించి అందరికీ పని కల్పించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. రేక్కాడితే కానీ డొక్కాడని చేనేత కార్మికులు వీధులలో బిక్షం ఎత్తుకున్న ఈ ప్రభుత్వాలు కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గతంలో టెక్స్టైల్ ఏర్పాటు చేసి చేనేత కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి, చంద్రబాబు నాయుడు శిలాఫలకాన్ని కూడా వేసి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కానీ అది నేటికీ అమలుకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా చేనేత కార్మికుల సమస్యలు నేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 250 యూనిట్లు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని, ప్రతి చేనేత కార్మికుడికి 50 శాతం సబ్సిడీతో రెండు లక్షలు బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మహాత్మా గాంధీ బంకర్ బీమా యోజన కింద ప్రమాద బీమా ఐదు లక్షలు, సహజ మరణానికి లక్ష రూపాయలు ఇవ్వాలని, చేనేత పట్టు సబ్సిడీ కింద కేంద్రం 50%, రాష్ట్రం 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, ప్రతి చేనేత కుటుంబానికి మూడు సెంట్లు స్థలం కేటాయించి వర్క్ షెడ్డు నిర్మించాలని, సొంత స్థలం ఉన్న చేనేత కార్మికుడికి వర్క్ షెడ్యూల్ నిర్మాణం కొరకు ఆరు లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని, గత ప్రభుత్వం నేతన్న నేస్తం కింద 24 వేల రూపాయలు ఇచ్చేదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా 30 వేల రూపాయలు నేతలకు అందజేస్తామని హామీ ఇచ్చారని, ప్రతి చేనేత కార్మికుడికి 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ప్రకటించారని, ఈ వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి చేనేత కార్మికులపై చిత్తశుద్ధితో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చేనేత కార్మిక సంఘం తో పాటు ప్రజాసంఘాలను సమీకరించి వాగ్దానాల అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాముడు, చాయా శ్రీనివాసులు. కొనిగిరి వెంకటేశు, గడిగే శ్రీను, కంచి గుండు శ్రీనివాసులు, కనికే శంకర్, మాదు గుండు ఎల్లప్ప,రాజు పాల్గొన్నారు.

# ఆదోని పట్టణంలో నూతనంగా ఏర్పాటు

ఆదోని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన Dr. రఘు Ortho-Spine Centre ను మాజీ ఎంపీ, ఇబ్బంది కట్ చేసి ప్రారంభించారు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది



ఎమ్మిగనూరు జూన్ 28 శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు శ్రీ వై రుద్ర గౌడ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ "ప్రాంతీయంగా ఇలాంటి ఆధునిక ఆసుపత్రుల స్థాపన ఎంతో అవసరం. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషించాలి. ఇది ప్రజల నమ్మకాన్ని పొందుతూ విజయవంతంగా కొనసాగాలి" అని తెలిపారు.ఈ ఆసుపత్రి ఎమ్మిగనూరు మున్సిపల్ ఛైర్మన్ డా. రఘు యాజమాన్యంలో ఆధునిక సదుపాయాలతో, నిపుణులైన వైద్య బృందంతో ఆర్థోపెడిక్, స్పైన్ సంబంధిత రోగాలకు అత్యాధునిక చికిత్సలు అందించేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డా. రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పి రాజారత్నం , రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి

వీరూపాక్షి రెడ్డి ,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె.రాజశేఖర్ ,జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్ ,నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ ,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు ,పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి ,పట్టణ కార్యదర్శి గురువయ్య మహబూబ్ భాష ,జెరుబండి రఘు వీరా ,పాల శ్రీనివాస్ రెడ్డి ,వెంకటాపురం బజారి ,రుద్రాక్షాల బజారి ,మహబూబ్ బేగ్ గిరి,ప్రభాకర్,సోషల్ మీడియా సభ్యులు షరీఫ్ అసిఫ్ ,కదిరికోట రాజ్ కుమార్ ,జశ్వంత్ పాల్గొన్నారు.

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాక్షాత్కార వైభవోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్28



శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02 తేదీ వరకు మూడు రోజుల పాటు సాక్షాత్కార వై బ ో వ ో త ్స వా ల ు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. వాహనసేవల కోసం పెద్దశేష, హనుమంత, గరుడ వాహనాలను సిద్ధం చేశారు.మొదటి రోజు 30వ తేదీ రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రెండో రోజు జూలై 01వ తేదీ హనుమంత వాహనంపై, మూడో రోజు జూలై 02వ తేదీ గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**జూలై 03న పార్వేట ఉత్సవం**


జూలై 03వ తేదీన ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 07 %-% 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా జూన్ 30వ తేదీ నుండి జూలై 03వ తేదీ వరకు నిత్య కళ్యాణోత్సవం, తిరుప్పావడ సేవ, జూలై 01వ తేదీ స్వర్ణపుష్పార్చన, జూలై 02వ తేదీ అష్టోత్తర శతకలశాభిషేకం సేవలను రద్దు చేశారు.

# తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం : జిల్లా కలెక్టర్

## జిల్లా స్థాయి లోనే రెన్యువల్ , రీ రిజిస్ట్రేషన్ సేవలు: ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 28:



జిల్లా స్థాయిలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు శాశ్వత రిజిస్ట్రేషన్ కు తప్పు మిగిలిన అన్నీ రకాల సేవాల కోసం విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి ఆద్వర్యంలో రెండు రోజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని దీనిని జిల్లాలోని సీనియర్ వైద్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఎస్. వి. వైద్య కళాశాల సామాజిక విభాగం నందు ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి ఆద్వర్యంలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు కోసం ఏర్పాటు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీ హరి రావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు శాశ్వత రిజిస్ట్రేషన్ కు తప్పు మిగిలిన అన్నీ రకాల సేవాల కోసం విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మొదటిసారి జిల్లాల వద్దే అందించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారు ప్రతి శనివారం, ఆదివారం మునుపటి జిల్లాల ఆధారంగా సేవలు అందించడం కోసం తీసుకున్న నిర్ణయం అభినదనీయం అని అన్నారు. ఈ యొక్క రిజిస్ట్రేషన్ తిరుపతిలో మొట్టమొదటిసారిగా ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఈ సేవలను జిల్లాలోని సీనియర్ వైద్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు మక్కువ చూపించడంతో ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మొట్టమొదటిసారిగా ఇక్కడ ప్రారంభించడం రిజిస్ట్రేషన్ కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించేముందు మరియు తరువాత నేను 2025 మార్చి 23న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 6మందిలో ఒకరిగా ఏపీఎంసీ సభ్యుడిగా నియమించబడ్డానని తెలిపారు. ఏప్రిల్ 1న ఏపీఎంసీ కార్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం క్యాంపస్, విజయవాడలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశాను. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇదివరకే స్లాట్ యందు నమోదు చేసుకున్న వారికి వైద్యుల యొక్క డిగ్రీ రిజిస్ట్రేషన్, రీ-రిజిస్ట్రేషన్, మరియు రెన్యువల్స్, ఎన్ ఓ సి లు, జారీ చేయడం కోసం రాష్ట్రంలో ప్రతి శని, ఆదివారాలలో సేవలు అందించాలనే ఉద్దేశంతోలో భాగంగా నేడు రేపు తిరుపతిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు మరియు ఇతర డాక్టర్లు తమకు సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ సేవల కోసం విజయవాడ వరకు రావాలిసిన అవసరం ఉందని దీని ద్వారా ఇబ్బందులు ఎదుర్కనే వారని ఈ ఇబ్బందలు తగ్గించడం కోసం మెడికల్ కౌన్సిల్ ఆద్వర్యంలో జిల్లా స్థాయిలోనే రెన్యువల్ , రీ రెన్యువల్ తదితర సేవలు అందించడం కోసం పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మే 7న ఎ.పి. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాను. గతంలో నేను 2014 నుండి 2019 వరకు సభ్యుడిగా మరియు వైస్ చైర్మన్ గా పనిచేశాను.మొదటి సమావేశంలోనే తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు:1. జిల్లా స్థాయిలో రీన్యువల్ మరియు రీ-రిజిస్ట్రేషన్ సేవలువిజయవాడకు రావాల్సిన అవసరం లేకుండా మొదటిసారి శాశ్వత రిజిస్ట్రేషన్ తప్ప ఇతర సేవలన్నీ జిల్లాల వద్ద అందించాలన్నది మా నిర్ణయం. ప్రతి శనివారం, ఆదివారం మునుపటి జిల్లాల ఆధారంగా సేవలు అందిస్తున్నాము. మొదటి కార్యక్రమం జూన్ 7న విజయనగరంలో, తరువాత విశాఖపట్నం, కాకినాడ, ఇప్పుడు తిరుపతిలో జరుగుతుంది.2. ఫీజు తగ్గింపురీ-రిజిస్ట్రేషన్ ఫీజు75 సంవత్సరాల లోపు: రూ.8,000/-75 సంవత్సరాల పైబడిన వారికి: రూ.6,000/-ఇంతకు ముందు రూ.40,000 నుండి రూ.50,000 వరకు ఉండేది.3. %జవీజు% క్రెడిట్ పాయింట్లు తగ్గింపు:65 సంవత్సరాల పైబడిన వారికి 50%..70 పైబడిన వారికి 75%80 పైబడిన వారికి మినహాయింపుఒక సంవత్సరం కొరకు 6 క్రెడిట్ పాయింట్లు అవసరం. మొత్తం 5 సంవత్సరాలకు 30 పాయింట్లు అవసరం. పై విధంగా తగ్గించాం.

# ఇంట్లోనే ఉగ్గు తయారు చేయండిలా..







మార్కెట్లో పిల్లల కోసం ఎన్నో రకాల ఉగ్గు ఉన్నాయి. ఇవి చాలా టేస్టీగా ఉంటాయి. కారణం ఇందులో ఎక్కువ శాతం చక్కెర ఉంటుంది. అయితే, పిల్లలకి వీటిని తినిపించడం వల్ల చిన్న తనం నుంచే వారికి మనకి తెలియకుండానే చక్కెర తినిపించినవారవుతాం. దీనిలో పోషకాల సంగతి పక్కన పెడితే ఈ ఉగ్గు కారణంగా ఎన్నో సమస్యలు వస్తాయి. అలా కాకుండా మనమే ఇంట్లోనే ఉగ్గుని తయారు చేయొచ్చు. ఎలానో తెలుసుకోండి.

మార్కెట్లో దొరికే ఉగ్గు.. ముందుగా చెప్పుకున్నట్లుగా మార్కెట్లో దొరికే ఉగ్గులో చాలా వరకూ పంచదార ఉంటుంది. దీంతో పిల్లలకి అధిక బరువు, మలబద్ధకం, దంతాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మీరే చక్కగా ఉగ్గు తయారు చేయొచ్చు. అదెలాగో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ముందుగా ఓ కప్పు మిక్స్ గ్రెయిన్స్ తీసుకోండి. ఇందులో గోధుమలు, బియ్యం, బార్లీ, రాగులు ఉండేలా చూసుకోండి. వీటితో పాటు పప్పులు.. అందులో పొట్టుతో ఉండేలా చూసుకోండి. పెసలు, మినపప్పు, ఎర కందిపప్పు అన్నీ పొట్టుతో కలిపి అరకప్పు తీసుకోండి. వీలైతే వీటిని స్ప్రౌట్స్‌లా చేసి తీసుకుంటే మరీ మంచిది.

తయారీ విధానం.. ముందుగా ఈ పదార్థాలన్నీ కలిపి డ్రై రోస్ట్ చేయాలి. మెత్తని పిండిలా చేయాలి. ఈ పిండిని మొత్తం గాలి చొరబడని కంటెయినర్‌లో వేసి స్టోర్ చేయండి. ఇప్పుడు ఉగ్గు చేయాలనుకున్నప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా నెయ్యి వేసి పిండి వేసి రోస్ట్ చేయాలి. అందులోనే ఓ స్పూన్ పల్లీల పొడి, నువ్వుల పొడి వేసి నీరు పోసి ఉడికించాలి. మీకు ఇష్టమనుకుంటే అందులోనే పండ్లు కూడా వేయొచ్చు. అంతే చక్కని ఉగ్గు రెడీ.

పప్పులతో ప్రయోజనాలు.. పప్పులు అనే శక్తికి మారుపేరు అని చెప్పొచ్చు. పిల్లలు తల్లిపాలు మానేసి నప్పుడు పిల్లలకి కావాల్సిన శక్తి ఈ పప్పులు అందిస్తాయి. కారణం ఇందులో ప్రోటీన్స్, ఐరన్, విట మిన్స్, ఖనిజాలు, బయోయాక్టివ్ పదార్థాలు ఉండడమే.

తృణధాన్యాల ప్రయోజనాలు.. ఇక హెూల్ గ్రెయిన్స్‌లో ఫైబర్, బి విటమిన్స్, జింక్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఉంటాయి. ఫైబర్ పిల్లల జీర్ణ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. జింక్, మెగ్నీషియంలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. మాంగనీస్ పెరుగుదల, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి హెల్ప్ చేస్తాయి.

# 5 లక్షణాలు ఉంటే కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉన్నట్లేనట..









మన బాడీలో కిడ్నీలు చాలా కీ రోల్ పోషిస్తాయి. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవడం చాలా ముఖ్యం. అయితే, కొన్ని చిన్న చిన్న లక్షణాలను మనం అస్సలు పట్టించుకోం. కానీ, అలాంటివే పెద్ద సమస్యలుగా మారతాయి. ఈ నేపథ్యంలోనే కిడ్నీ సమస్యల్ని మనం ముందుగా కాకుండా చాలా ఆలస్యంగా తెలుసుకుంటాం. ఈ కారణంగా చిన్న ప్రాబ్లమ్ కాస్తా డయాలసిస్, కిడ్నీ ఫెయిల్యూర్ వరకూ వెళ్తుంది.

కిడ్నీల ఆరోగ్యం.. మన బాడీలో కిడ్నీలు ఎన్నో పనులు నిర్వహిస్తుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేసి బాడీలోని ఇతర ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి ద్రవ వ్యర్థాలను తొలగించడానికి హెల్ప్ చేస్తాయి. అలాంటి కిడ్నీలను జాగ్రత్తగా చూసుకోవాలి. కిడ్నీ సమస్యలు ఉంటే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించడం చాలా ముఖ్యం. అలాంటి లక్షణాలు ఏంటో తెలుసుకోండి.

ఆకలి లేకపోవడం.. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు, అవి సరిగ్గా పనిచేయనప్పుడు ఆకలి సరిగా ఉండదు. ఇది చాలా అధ్యయనాలు వెల్లడించాయి. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు ఆకలిగా అనిపించదు. కాబట్టి, ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయొద్దు.

చర్మంపై దురద.. చర్మంపై దురద అనేది అనేక కారణాల వల్ల వస్తుంది. అయితే, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ సమస్య ఉంటుంది. దీనిని కూడా గమనించాలి.

నిద్రలేమి.. మనకి హాయిగా నిద్ర పడుతుంటే శరీరంలో ఎలాంటి సమస్యలు లేనట్టే. కిడ్నీ సమస్యలు ఉంటే రాత్రి పూట సరిగ్గా నిద్రపట్టదు. మెలకువ వస్తుంటుంది. పగటి పూట ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కిడ్నీ సమస్యలు ఉంటే బాడీ పెయిన్స్, చిన్న పనికే అలసట వస్తుంటుంది. ఈ సమస్యలకి రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. బాడీ ఎప్పుడు అలసిపోతుంటే దానికి కిడ్నీ సమస్యలు కూడా ఓ కారణమవ్వొచ్చు.

మూత్రంలో మార్పు.. మూత్రంలో వచ్చే మార్పులని కూడా కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. మూత్రం రంగులో మార్పు, వాసన చూసి కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. ఇంతకు ముందు ఉన్నట్లుగా కాకుండా ముదురు రంగులో కాస్తా వాసన వస్తుంటే కిడ్నీల్లో ఏదో సమస్య ప్రారంభమైందని గుర్తించొచ్చు.

వీటిని గమనించండి.. అయితే, ఈ లక్షణాలన్నీ వేర్వేరు సమస్యల కారణంగా కూడా ఉండొచ్చు. కానీ, మీకు ఇలాంటి లక్షణాలన్నీ గమనిస్తే ముందుగా డాక్టర్స్‌ని సంప్రదిస్తే వారు మిమ్మల్ని పరీక్షించి ఏ సమస్య ఉందో క్లియర్‌గా చెప్పి సమస్య ముదరకుండా ఉంటుంది. కాబట్టి ముందుగానే డాక్టర్స్‌ని సంప్రదించండి.

# నిద్రపోతూ కూడా.. బరువు తగ్గొచ్చు..!




వ్యాయమం చేసి చెమటి చిందించి, కఠినమైన డైట్ ఫాలో అవుతూ, కేలరీలు తక్కువగా తీసుకుంటే మాత్రమే బరువు తగ్గుతామని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అయితే, ప్రశాంతంగా నిద్రపోతూ కూడా బరువు తగ్గొచ్చని నిపుణులు అంటున్నారు. వెయిట్ లాస్ అవ్వడానికి హెల్తీ లైఫ్ స్టైల్, వ్యాయామం వంటి పద్ధతులు సహాయపడినప్పటికీ... శరీరంలోని అదనపు కొవ్వు కరిగించడానికి నిద్ర కూడా తోడ్పడుతుందని నిపుణులు అధ్యయనాలు సూచిస్తున్నారు. సాల్క్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం ఇది స్పష్టమైంది. ఈ అధ్యయనంలో శాస్త్రవేత్తలు.. రోజుకు 14 గంటలు మేల్కొనే వ్యక్తులను 11 గంటలు మాత్రమే నిద్రపోవాలని సలహా ఇచ్చారు. 16 వారాల తర్వాత, వీ బరువులో 4 శాతం తగ్గినట్లు గుర్తించారు.

రాత్రిపూట.. తిండికి బాయ్ చెప్పొచ్చు.. మీరు పనిలో పడి, ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ అర్ధరాత్రి వరకూ మెలకువగా ఉంటున్నారా..? ఈ అలవాటు మీ సిర్కాడియన్ రిథమ్ లేదా శరీర – గడియారానికి భంగం కలిగిస్తుంది. ఇది, మన ఆకలి పెంచే గ్రెలిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం జరిపిన ఒక అధ్యయనంలో ఇది తేలింది. ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకూ నిద్రపోయే వారు రాత్రి 11 నుండి ఉదయం 8 గంటల వరకు నిద్రపోయే సబ్జెక్ట్స్ కంటే 550 కేలరీలు ఎక్కువగా తీసుకుంటున్నట్లు గుర్తించారు.

నిద్రపోతున్నప్పుడు క్యాలరీలు బర్న్ అవుతాయి.. మన నిద్రలోనూ శరీరం శక్తిని ఖర్చు చేస్తుంది, కేలరీలను బర్న్ చేస్తుంది. నిద్రలో, ఒక వ్యక్తి గంటకు 65 కేలరీలు బర్న్ చేస్తాడు. అంటే 8 గంటల నిద్రలో 500కి పైగా కేలరీలు బర్న్ అవుతాయి. మీరు ఆ సమయాన్ని టీవీ చూస్తూ గడిపినట్లయితే, మీరు దాదాపు అదే మొత్తంలో కేలరీలు బర్న్ అవుతాయి. కానీ అలసిపోయిన్లు, శక్తి తగ్గినట్లు అనిపిస్తూ ఉంటుంది. చికాగో విశ్వవిద్యాలయం అధ్యయనం ప్రకారం, ప్రజలు బాగా విశ్రాంతి తీసుకుంటే కొవ్వు తగ్గుతుంది.

బాగా షాప్ చేస్తారు, తక్కువ తింటారు.. ఒబేసిటీ అనే మ్యాగజైన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, షాపింగ్‌కు వెళ్లినప్పుడు.. తక్కువ సేపు నిద్రపోయిన వారు.. ఎక్కువసేపు నిద్రపోయిన వారి కంటే.. 1300 ఎక్స్‌ట్రా కేలరీ ఫుడ్స్ కొన్నట్లు గుర్తించింది. ఇదొక్కటే కాదు, బాగా విశ్రాంతి తీసుకునే వ్యక్తులు తక్కువ నిద్రపోయే సబ్జెక్టుల కంటే కనీసం 35 కేలరీలు తక్కువగా ఉండే చిన్న పోర్షన్ పరిమాణాలను తినాలని ఎంచుకున్నారని మరొక ఆసక్తికరమైన పరిశోధన సూచించింది.

ఒత్తిడి తగ్గుతుంది.. ప్రశాంతమైన నిద్ర.. నిద్ర మీ వెంట్రోమీడియల్ ప్రిఫ్రంటల్ కార్టెక్స్‌ను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇది మీ ఒత్తిడి తగ్గించడానికి, మెదడు పనితీరు మెరుగుపరచడానికి సహాయపడుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ నేతృత్వంలోని పరిశోధన ప్రకారం, నిద్ర లేమి ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌ను ప్రేరేపిస్తుంది, ఇది నేరుగా మన కొవ్వు నిల్వను పెంచుతుంది, ఇది అధిక బరువుకు కారణం అవుతుంది.




# పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి..









మనలో చాలా మంది పిండి తీసుకొచ్చి పెడతారు. అయితే, ఆ పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. గోధుమపిండి, శనగ పిండి, జొన్న పిండి ఇలా చాలా పిండి పదార్థాలను మనం వంటలకి వాడతాం. ఇలా పిండి తీసుకొచ్చినప్పుడు కొన్ని రోజులకి అందులో పురుగులు పడుతుంటాయి. వాటిని అలానే వాడలేం. అందుకే, వాటిని వండే ముందు ప్రతి సారి శుభ్రం చేసి వాడుకోవాలి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

జల్లెడ పట్టాలి..ముందుగా పిండిని వాడేటప్పుడు కచ్చితంగా జల్లెడ పట్టాలి. చిన్న సైజ్ ఉన్న జల్లెడతో జల్లించాలి. అప్పుడే అందులో ఉన్న కీటకాలు అన్ని పోతాయి. కాబట్టి, కచ్చితంగా జల్లెడ పెట్టాలి.

ఎండలో పెట్టడం.. మీరు ఈ పిండి పదార్థాలను ఎండలో పెట్టాలి. అప్పుడే అందులోనే చాలా పురుగులు బయటికొచ్చేస్తాయి. అయితే, వీటిని బయట పెట్టినప్పుడు ఎలాంటి క్రిములు రాకుండా చూసుకోవాలి.

ఫ్రిజ్‌లో.. మనం వాడే పిండిని ఎంత కావాలో తీసుకుని మిగతా పిండిని గాలి చొరబడని బ్యాగ్స్, డబ్బాల్లో పెట్టి ఫ్రీజర్‌లో పెట్టండి. దీని వల్ల అందులోకి పురుగు పట్టకుండా ఉంటాయి. అందులో పురుగులు ఉన్నా చనిపోతాయి. దీనిని జల్లెడ పడితే ఆ పురుగులు బయటికొచ్చేస్తాయి. పిండిని ఎప్పుడు గాలి చొరబడని డబ్బాలో పెట్టి స్టోర్ చేయాలి. అందులో బిర్యానీ ఆకులు, లవంగాలు పెట్టి స్టోర్ పెట్టొచ్చు.అదే విధంగా, ఎప్పటికప్పుడు అందులో వంట గదిలోని షెల్ఫ్‌లను క్లీన్ చేయండి.ఆఫర్‌లో వస్తుంది కదా అని ఎక్కువగా కొనకుండా తక్కువగా కొని వాడండి. ఎక్కువ రోజులు వాడకపోతే ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి.

# బరువు తగ్గడానికి ఏది మంచిది..



వాకింగ్, యోగా.. బరువు తగ్గడానికి ఏది మంచిది.. వర్కౌట్ చేయడం ఇష్టం లేని వారు ఈజీగా చేసే వర్కౌట్స్‌లో వాకింగ్, యోగా కూడా ఉన్నాయి. వీటి వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిలో బరువు తగ్గడానికి ఏది హెల్ప్ చేస్తాయో వారి ప్రాధాన్యతలు, ఫిట్‌నెస్ స్థాయిలు, మొత్తం గోల్స్‌తో సహా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి.

వాకింగ్.. వాకింగ్ అనేది చాలా ఈజీగా చేసే వర్కౌట్. ఇది హృదయ స్పందన రేటుని పెంచే మంచి ఏరోబిక్ వర్కౌట్, దీని వల్ల కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఇది హెల్ప్ చేస్తుంది. బరువు తగ్గేందుకు బ్రిస్క్ వాకింగ్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఇది అన్ని వయసుల వారికి చాలా మంచిది. ఆరుబయట నడిస్తే రీఫ్రెషింగ్‌గా ఉంటుంది. మానసికంగా చాలా మంచిది. ఒత్తిడి తగ్గుతుంది. దీంతో బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.




యోగాతో బెనిఫిట్స్... బరువు తగ్గడంలో యోగా హెల్ప్ చేస్తుంది. అనేక భంగిమలు, శ్వాస పద్ధతులు సంపూర్ణంగా హెల్ప్ చేస్తాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. మంచి ఆసనాలు బలాన్ని పెంచి హృదయ స్పందన రేటుని పెంచుతాయి. కేలరీలను బర్న్ చేస్తాయి. బరువు తగ్గుతుంది.

ఏది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది. కేలరీలను బర్న్ చేసే యోగా ఎక్కువ కేలరీలని బర్న్ చేస్తుంది. ఫిట్‌నెస్‌కి యోగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల బలం, ఫ్లెక్సిబిలిటీ, బ్యాలెన్స్‌ని పెంచుతుంది. బరువు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

కండర ద్రవ్యరాశి పెరిగేకొద్దీ, శరీర జీవక్రియ పెరుగుతుంది. ఇది విశ్రాంతి సమయంలో కూడా క్యాలరీలు బర్న్ చేస్తాయి. వివిధ పోశ్చర్‌లలో కండరాల ఎంగేజ్ అయి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

ఎక్కువగా ఏం పనిచేస్తుంది.. అయితే, లాంగ్ రన్‌లో వాకింగ్ రోజువారీ ఫిట్‌నెస్ జర్నీలో హెల్ప్ చేస్తుంది. అయితే, యోగా ఆసనాలు, ధ్యానం మనస్సు, శరీరం సరిగ్గా స్పందిచేలా చేస్తుంది. ఎక్కువ రోజులు యోగా చేస్తే చాలా లాభాలు ఉంటాయి. ఈ రెండూ కూడా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి. మన శరీరానికి ఏది మంచిదో తెలుసుకుని ఆచరించడం వల్ల బెనిఫిట్స్ ఉంటాయి.




## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

న్యూఢిల్లీ: ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## చెరువులోకి దిగి ముగ్గురు యువకుల గల్లంతు

ఏలూరు: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండల పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు చెరువులోకి దిగి గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న రవ్వారిగూడెం గ్రామానికి చెందిన యువకులు మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారామరాజు (30), తెల్లం కిశోర్ (21) శుక్రవారం మధ్యాహ్నం దండిపూడి సమీపంలో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు దిగారు. లోతు ఎక్కువ ఉండడంతో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సాయంతో మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో సీతారామరాజు, కిశోర్ సొంత అన్నదమ్ములు కావడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మోహిత్ రెడ్డికి దక్కని ఊరట

అమరావతి: ఏపీ మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో ఏ 39గా ఉన్న మోహిత్‌రెడ్డి ఎఫ్ఐఆర్‌లో తన పేరు తొలగించాలని, ఆరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై దిగువ కోర్టులో విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

న్యూఢిలీ: మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్టాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరపు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్టాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్టాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల పక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్టాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## లడ్డూ కల్తీపై సిట్ నివేదిక

అమరావతి: తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అయితే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు దర్యాప్తులో బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాగా, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో నిజానిజాలను తేల్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. ఒక్క టీటీడీకే కాకుండా.. ఇతర దేవాలయాలకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది.

# దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

**మంత్రి నారాయణ వెల్లడి**



**ఒంగోలు:** టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశుభవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..

# విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు



**మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి**

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**



ములుగు: ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# విమాన ప్రమాద బాధితులకు సాయం



**ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా**

న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

హైదరాబాద్: భాగ్యనగరంలో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ నుంచి బయల్దేరిన రథయాత్ర మోండామార్కెట్ నుంచి వెళు ్తండగా.. మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు.



# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

**కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

# శాంతిభద్రలతోనే అభివృద్ధి సాధ్యం

గుంటూరు: శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరులోని ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు ఏఐ హ్యాకథాన్‌ను సీఎం ప్రారంభించారు. ఐటీ కంపెనీలు, ఏఐ నిపుణులతో ముఖాముఖి అనంతరం ఆయన ప్రసంగించారు. ఇఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం. తాను ఉన్నంత వరకూ నేరస్థులకు చోటు లేదన్నారు. నేరాలను కఠినంగా అణచివేస్తానని అన్నారు. సాంకేతికతతో పాటు సంఘ విద్రోహశక్తులపై దృష్టి పెట్టామని అన్నారు. క్వాంటం వ్యాలీ కింద ఏఐకి ప్రాధాన్యం ఇచ్చాం. ఏఐ ద్వారా ప్రపంచ వ్యాప్తగా తెలుగువారి సత్తా చాటాలి. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి నుంచే ధ్రువపత్రాలు పొందొచ్చు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేస్తే ప్రపంచాన్ని జయించే పరిస్థితి వస్తుంది. దేశంలో మొట్టమొదటి సారిగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా



హైదరాబాద్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్ధకం

**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు.

బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు. చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా..
కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.
మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు.
ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల
ఆయకట్టుకు సాగు
నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు



న్యూఢిల్లీ: జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్
ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ుఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్
కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం



హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి
బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## టెన్త్ అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల



హైదరాబాద్: తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణలయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది. బాలికలు, బాలుర కంటే 6.03 ? అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

# నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు

**అభివృద్దిలో ఆయో విజనరీ నేత**

**సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం**

**ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా**

**బాబా రాందేవ్ వెల్లడి**



విజయవాడ: సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానికి, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్స్లీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హార్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హార్సిలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని

## జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

గుంటూరు: పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు.్గ ÷ళిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

# కోల్‌కతాలో మరో దారుణ ఘటన

లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



కోల్‌కతా: మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా
కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.
సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# కన్యాకుమారిలో కుండపోత వర్షం

చెన్నై: తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపార్రై, పెరుంజాని, సిట్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపార్రై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.







# భక్తిరసాన్ని ఈ తరానికి పంచిన కన్నప్ప

నటీనటులంతా బాగా మెప్పించిన చిత్రం మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తికుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది?ఎవరి చూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు?తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్ధం సినిమా



తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్ధం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్ధం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండించింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మరోస్థాయికి వెళు తుంది.కేవలం సంభాషణ లతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్రలో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రాహకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది.



## మా అన్న అదరగొట్టేశాడు: మంజు మనోజ్

తనసోదరుడు, నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప'పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటుడు మంచు మనోజ్. హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో సినిమా చూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని చెప్పారు. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. 'సినిమా చాలా బాగుంది. నేను అనుకున్న దానికంటే వెయ్యి రెట్లు బాగా వచ్చింది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి సినిమా మరో స్థాయికి వెళ్తుంది. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా. మీ శ్రమకు తగిన ఫలితం దక్కాలని, పెట్టిన డబ్బు రెట్టింపుగా తిరిగి రావాలని కోరుకుంటున్నా' అని మనోజ్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలు తనను భావోద్వేగానికి గురిచేశాయన్నారు.


తన తండ్రి మోహన్‌బాబు యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' రూపొందింది. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.



## ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగే పండగ

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలఅయింది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా మోహన్ బాబు నిర్మించారు. మలయాళ స్టార్ మోహన్ లాల్, బాలీవుడ్ బడా స్టార్ అక్షయ్ కుమార్, రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున రిలీజ్ చేయగా ప్రీమియర్స్ ను మంచి స్పందన రాబట్టింది. ముఖ్యంగా తమిళ నటుడు శరత్ కుమార్ ఈ సినిమాలో నాథనాధుడి క్యారక్టర్ లో గంబీరమైన వాయిస్ తో మెప్పించాడు. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తనదైన డైలాగ్ డెలివరీతో అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో మహాదేవ శాస్త్రిగా జీవించేసాడు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ ఛాలెంజింగ్ పాత్రలో ఒదిగిపోయింది

ఇక మరి ముఖ్య ంగా చెప్పుకోవాల్సింది రెబల్ స్టార్ ప్రభాస్. సినిమాలో కీలకమైన 40 నిముషాల ఎపిసోడ్ ను ప్రభాస్ నిలబెట్టేసాడు. ప్రభాస్ డైలాగ్స్ విషయంలో రైటర్ పెన్నుకు పదును పెట్టాడు. ప్రభాస్ పెళ్లి డైలాగ్ కు థియేటర్స్ హోరెత్తాయి. ఇక శివయ్య కు తన కన్ను దానం చేసే సీన్ సినిమాకే హైలెట్ గా నిలిచింది. క్లైమాక్స్ లో తన అద్భుతమైన నటనతో మంచు విష్ణు ప్రేక్షకులతో కంటతడి పెట్టించాడు.




## గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ 'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు. ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,